Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 121
సంచిక : 242
పేజీలు : 3
శనివారం, మే 16, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



## సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**- రైతు సంఘం ధర్నా**

**టి మీడియా, మే 15, జూలూరుపాడు :** నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలక మండళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జూలూరుపాడు తాసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ముట్టడితో ఆ ప్రాంతం నినాదాలతో హోరెత్తింది. అనంతరం తాసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా కాలయాపన చేస్తూ నామినేటెడ్ ద్వారా పాలక మండళ్లను ఏర్పాటు చేయాలని చూడడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు.తెలంగాణ వార్తలు

రైతుల భాగస్వామ్యంతో, వారి షేర్ క్యాపిటల్‌తో నడుస్తున్న సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం చేసుకుని, రాజకీయ నిరుద్యోగులకు పదవులు కట్టబెట్టాలని చూడడం సహకార వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. ?రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల పైన ఉన్న పంట రుణాలను కూడా మాఫీ చేసి రైతులను ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, రబీ పంటకు సంబంధించిన రైతు భరోసా నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, పొన్నగంటి వెంకటేశ్వర్లు, చిమట ముత్తయ్య, ముత్తిలింగం, ఊడల సుధాకర్ పాల్గొన్నారు.



## శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల

**టి మీడియా, మే 15, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో నల్లమోతు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. శ్రీనివాసరావు నాన్నగారు అయినా సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులైన్నారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఈరోజు స్వర్గీయ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఆర్యవైశ్య నాయకులు

**టి మీడియా, మే 15, సత్తుపల్లి :** సత్తుపల్లిలో ఈరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని పట్టణ ఆర్యవైశ్య సంఘంనాయకులు గుండు ఉమా మరియు కల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు నరేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా 40. సంవత్సరాలు పూర్తి చేసుకున్న తుమ్మల కి వారు శాలువా కప్పి సన్మానించారు.

## 2.18 లక్షల మెట్రిక్ టన్నుల

# మొక్కజొన్న కొనుగోలు..

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-తప్పుడు వార్తలతో**

**ఆందోళన సృష్టించవద్దు**

**టీ మీడియా, మే 15,ఖమ్మం:**ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 2025-26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.మున్సిపల్ వర్కర్స్‌కు అండగా పల్లా కిరణ్

**టీ మీడియా, ఖమ్మం, మే 15:** పల్లా జాన్ రాములు మనవడు, పల్లా కిరణ్ కుమార్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు సందర్భంగా పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సన్మానం, ఆడవారికి చీరలు, మగవారికి షర్టు, ప్యాంట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్లలో పనిచేస్తున్న 70 మందికి పైగా పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. వీరందరికీ శాలువాలు కప్పి, బట్టలు పంపిణీ చేసి, వారి మధ్యనే బర్త్‌డే కేక్ కట్ చేసి పల్లా కిరణ్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, తన కుమారుడి పుట్టినరోజును హంగు, ఆర్భాటాలతో జరుపుకోవడం ఇష్టం లేక, నిత్యం ప్రజల కోసం ఎండనక, వాననక చెత్త కుప్పల్లో, మురికి కాలువల్లో, రోడ్లపై పనిచేస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య



కార్మికులకు చిరు సత్కారం చేసి, చిరు కానుక ఇచ్చి, వారి మధ్యలో ఈ పుట్టినరోజును జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామని తెలియజేశారు.20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఉదాహరణకు సంవత్సరానికి రెండు సార్లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్లు, పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణీ చేశామన్నారు.ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్నదానాలు, నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు ప్రాథమిక, ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాథ బాలబాలికలు, యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుండడం సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు.

# సంస్థ లక్ష్యాల సాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలి

**-జీఎం శాలెం రాజు**

**టి మీడియా, మే 15, రుద్రంపూర్ :** సింగరేణి సంస్థ భవిష్యత్ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పని చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు పిలుపునిచ్చారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ ప్రణాళికలు, సవాళ్లపై వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ పలు విభాగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా, భద్రత, యంత్రాల వినియోగంలో



మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. 2026-27 సంవత్సరానికి 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనిని సాధించేందుకు అన్ని ఏరియాల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

భూగర్భ గనుల్లో ఆధునిక యంత్రాల వినియోగాన్ని మరింత పెంచుతున్నామని, ఉపరితల గనుల్లో భారీ యంత్రాల వినియోగంతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పనితీరు మెరుగుపడటంతో పాటు కార్మికుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం బొగ్గు నాణ్యత, మార్కెటింగ్ రంగాల్లో పోటీ మరియు పర్యావరణ పరిమితులు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని సమర్థంగా ఎదుర్కొనే దిశగా సంస్థ ముందుకు సాగుతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన బొగ్గు సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.కంపెనీ ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యయ నియంత్రణతో పాటు ఆదాయ వనరులను పెంచే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ, సోలార్ ప్రాజెక్టులు, ఆధునిక మైనింగ్ టెక్నాలజీపై సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సింగరేణిలో మహిళా ఉద్యోగుల పాత్ర రోజురోజుకు పెరుగుతోందని, వారికి సురక్షితమైన

మిగతా 3లో



## వార్షిక మరమ్మతులు ఆయిల్‌పామ్ కర్మాగారం బంద్

**టీ మీడియా, మే 15,అశ్వారావుపేట:** అశ్వారావుపేట ఆయిల్‌పామ్ కర్మాగారంలో మిగిలి ఉన్న వార్షిక మరమ్మతుల పనుల నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ శుక్రవారం నుంచి ఫ్యాక్టరీని తాత్కాలికంగా నిలిపివేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు రైతులు సహకరించి తమ వద్ద ఉత్పత్తి అయిన ఆయిల్‌పామ్ గెలలను అప్పారావుపేట కర్మాగారానికి తరలించాలని అధికారులు శుక్రవారం కోరారు.అశ్వారావుపేట కర్మాగారంలో రెండు టన్నుల లోపు గెలలను మాత్రమే అన్‌లోడింగ్ చేస్తామని తెలిపారు.అప్పారావుపేట కర్మాగారంలో గెలల దిగుమతి యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.రైతులు ఈ విషయాన్ని గమనించి ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ ప్రకటనను ఆయిల్ ఫెడ్ ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అప్పారావుపేట,అశ్వారావుపేట పరిశ్రమ ల మేనేజర్ లు ఎం.నాగబాబు,ఎంఎన్ కార్తీక్, కొత్తగూడెం,ఖమ్మం డివిజనల్ అధికారులు శంకర్ లు విడుదల చేశారు.




## ప్రమాదకరంగా ఫ్లెక్సీలు

**టీ మీడియా, మే 15,దమ్మపేట:** మండల కేంద్రంలోని డివైడర్ పై అడ్డగోలుగా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ ఫ్లెక్సీల ఏర్పాటుకు పంచాయతీ అనుమతి తీసుకుంటున్నారా అని గ్రామ పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డివైడర్ పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఒక ప్రక్కకు వంగిపోయి వాహనదారులకు ఇబ్బందిగా మారాయని, వాహనాలు ప్రయాణించేటప్పుడు ప్రయాణికులపై ఈ ఫ్లెక్సీలు పడి జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత రద్దీగా ఉండే బాలాజీ సెంటర్ లో సత్తుపల్లి పట్టణానికి చెందిన ఒక స్కూల్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అది ఇటీవల గాలి వానలకు విరిగిపోయి రహదారిపైకి వంగి ఉన్నది, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటి పర్యవేక్షణ కూడా కలిగి వుండాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా డివైడర్ పై ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలకు పంచాయతీ పర్మిషన్ ఇవ్వలేదని, ఎవరైనా అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే నోటీసులు జారీ చేసి తొలగిస్తామని తెలిపారు.

## ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లపై చర్యలు

**-జిల్లా వైద్యశాఖ హెచ్చరిక**

**టీ మీడియా, మే 15,అశ్వాపురం:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు శుక్రవారం మణుగూరు కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లను అధికారుల బృందం తనిఖీ చేసింది. డాక్టర్ రామదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో అమూల్య డయాగ్నస్టిక్ సెంటర్లు, ప్రమోద్ డెంటల్ ఆసుపత్రి, సుశ్రుత హాస్పిటల్, నాగార్జున డెంటల్, సింగరేణి ఏరియా ఆసుపత్రులను పరిశీలించారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత నిర్వాహకులను హెచ్చరించారు. తనిఖీలకు సంబంధించిన నివేదికను జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, జూనియర్ అసిస్టెంట్లు శ్రీధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నెలకు 36 రూపాయలతో రూ.2 లక్షల జీవిత బీమా

**-ఏ కారణంతో మరణించినా డబ్బు నామినీకి**

**టీ మీడియా, మే 15,ప్రత్యేక ప్రతినిధి :** కుటుంబ పెద్ద ఆరోగ్యంగా, ఆర్థికంగా మంచి పొజిషన్?లో ఉన్నంతవరకు ఆ ఫ్యామిలీ సేఫ్?. అలా కాకుండా ఏదైనా అనుకోని పరిస్థితుల కారణంగా అతను చనిపోతే కుటుంబం మొత్తం దిక్కుతోచని స్థితిలోకి వెళ్తుంది. ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. అయితే వీటన్నింటిని నుంచి బయటపడటానికి లైఫ్? ఇన్సూరెన్స్? మంచి నిర్ణయం. కానీ చాలా మంది ప్రీమియం ఎక్కువ అని భావించి దీనిని తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. కానీ మీకు తెలుసా? ఈ పథకంలో చేరితే నెలకు కేవలం రూ.36 చెల్లించి దాదాపు రూ.2లక్షల బీమా ప్రయోజనాలు పొందవచ్చు. మరి ఆ స్కీమ్? ఏంటి? ఎవరు అర్హులు అనే వివరాలు తెలుసుకుందాం.సాధారణ ప్రజలకు కూడా జీవిత బీమా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం తీసుకొచ్చింది. తక్కువ ప్రీమియం ద్వారా ప్రయోజనాలు పొందవచ్చు. ఇందులో బీమా తీసుకున్న వ్యక్తి సూసైడ్?, యాక్సిడెంట్? సహా ఏ కారణంతో మరణించినా రూ.2లక్షల బీమా డబ్బు నామినీకి అందుతుంది.

**ఈ పథకానికి అర్హులు**

18 నుంచి 50 సంవత్సరాల వయసున్న వ్యక్తులు ఇందుకు అర్హులు.
బ్యాంకు లేదా పోస్ట్? ఆఫీసులో సేవింగ్స్? అకౌంట్? ఉన్న ఎవరైనా ఈ స్కీమ్?లో చేరొచ్చు. అయితే దీని కోసం ఆధార్?తో బ్యాంకు ఖాతాను లింక్? చేయాలి. ఇక **కేవైసీ తప్పనిసరి.**
ఒక పర్సన్?కు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకులలో సేవింగ్స్? అకౌంట్స్? ఉంటే, ఏదైనా ఒక అకౌంట్? ఉన్న బ్యాంకు నుంచి మాత్రమే స్కీమ్?కు అప్లై చేసుకోవాలి.
పాలసీదారుకు 55 సంవత్సరాల వరకు జీవిత బీమా పొందేందుకు వీలుంటుంది.
జాయింట్? అకౌంట్? ఉన్న వారు కూడా ఈ పథకంలో చేరవచ్చు. కానీ ఇద్దరూ విడివిడిగా ప్రీమియం డబ్బులు చెల్లించాలి.




**కాల వ్యవధి**

**ఈ** స్కీమ్? ఒక ఏడాది కాల పరిమితితో ఉంటుంది. జూన్ 1 నుంచి మే 31 వరకు అమల్లో ఉంటుంది. ఒకసారి ఇందులో చేరితే ఆ వ్యక్తి అకౌంట్? నుంచి మే 25-31 మధ్య ప్రీమియం మొత్తం ఆటో డెబిట్ ద్వారా రెన్యువల్ అవుతుంది. ఒకవేళ క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటే.. రద్దు కోసం బ్యాంకును కోరాలి. కొత్తగా ఈ పథకంలో చేరే వారికి జూన్ 1 నుంచి మే 31 వరకు కవరేజీ లభిస్తుంది. ఈ స్కీమ్?లో చేరిన వ్యక్తి ఏ కారణం వల్ల మరణించినా నమోదు చేసుకున్న 30 రోజుల తర్వాత మాత్రమే క్లెయిమ్‌కు అనుమతి ఉంటుంది. ఒకవేళ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే వెంటనే క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**ప్రీమియం ఎంత:** ఈ పథకం ప్రారంభంలో ప్రీమియం కేవలం రూ.330 మాత్రమే ఉంది. అయితే ఇప్పుడా ప్రీమియంను రూ.436కు పెంచారు. ఏడాదికి రూ.436 అంటే నెలకు రూ.36 చొప్పున చెల్లించి రూ.2లక్షలు బీమా సదుపాయం పొందొచ్చు. ఆటోడెబిట్ ఆప్షన్? ద్వారా బ్యాంకు లేదా పోస్టాఫీసు అకౌంట్? నుంచి ఒకే వాయిదాలో ప్రీమియం మొత్తాన్ని చెల్లించాలి. అయితే, పథకంలో చేరే నెలను అనుసరించి ప్రీమియం మారుతూ ఉంటుంది. ఈ పథకంలో జాయిన్ అయ్యేవారు ప్రీమియం మొత్తాన్ని ప్రతి సంవత్సరం అకౌంట్? నుంచి ఆటోమేటిక్‌గా తీసుకునేందుకు బ్యాంకులకు పర్మిషన్? ఇవ్వాలి.

**బీమా హామీ**

పాలసీ తీసుకున్న వ్యక్తి చనిపోతే రూ.2 లక్షల హామీ మొత్తాన్ని నామినీకి అందజేస్తారు. ఇది ప్యూర్ టర్మ్ పాలసీ కావటంతో మెచ్యూరిటీ ప్రయోజనాలు ఉండవు. పాలసీదారుడు మరణించినప్పుడు మాత్రమే లబ్ధిదారునికి హామీ మొత్తం చెల్లిస్తారు. కాబట్టి ఈ స్కీమ్?లో చేరాలనుకుంటే మీకు అకౌంట్? ఉన్న బ్యాంక్? లేదా పోస్టాఫీసును సంప్రదిస్తే సరిపోతుంది.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత



**టీ మీడియా, మే 15, దమ్మపేట:** శుక్రవారం ముష్టిబండ గ్రామ శివారులో తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా రవాణా చేస్తున్న ఇసుక లారీని ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి దాడి చేసి పట్టుకొని కేసు నమోదు చేశారు. ఇట్టి ఇసుక లారీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన దాచారం ఇసుక ర్యాంపు, కుక్కునూరు మండలం నుండి బయలుదేరి అశ్వరావుపేట మీదగా దమ్మపేట మండలం ముష్టిబండ మీదగా వెళ్తుండగా అట్టి ఇసుక టిప్పర్ లారీను, డ్రైవర్ ని అదుపులో తీసుకొని, ఇసుకను లోడ్ చేయించిన వారి మీద, రవాణా చేయించిన వారి మీద, లారీ ఓనర్ మీద, దిగుమతి చేసుకునే వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని, కావున తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఈ విధంగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.



## పారిశుధ్య కార్మికులకు అండగా పల్లా కిరణ్

**- కొడుకు పుట్టినరోజు వేడుకలు సేవలో**

**టీ మీడియా, మే 15, ఖమ్మం:**స్వర్గీయ పల్లా జాన్ రాములు మనవడు, పల్లా కిరణ్ కుమార్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజును పారిశుధ్య కార్మికుల సేవలో జరుపుకున్నారు.రన్వీర్ జాన్ రాములు పుట్టినరోజుఖమ్మం నగరంలోని వివిధ డివిజన్ల నుండి 70o పారిశుధ్య కార్మికులుకార్మికులకు శాలువాలతో సత్కారం,ఆడవారికి చీరలు, మగవారికి షర్టు, ప్యాంట్ పంపిణీ
కార్మికుల మధ్యనే బర్త్ డే కేక్ కట్ చేసి సంబరాలు.కొడుకు పుట్టినరోజును హంగు, ఆర్భాటాలతో జరుపుకోవడం ఇష్టం లేదు. ఎండనక, వాననక చెత్తకుప్పల్లో, మురికి కాలువల్లో, రోడ్లపై పనిచేస్తూ నగరాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు చిరు సత్కారం చేసి, చిరు కానుక ఇచ్చి వారి మధ్యలో జరుపుకోవాలని ఈ కార్యక్రమం చేశాం” అని తెలిపారు.ఏడాదికి 2 సార్లు ఉచిత మెగా వైద్య శిబిరాలు, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి, పేదలు, ప్రైవేట్ టీచర్లకు బియ్యం, నిత్యవసరాలువరదల సమయంలో బాధితులకు ఆహారం, నీరు, బట్టలు, నిత్యవసరాలు,నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాథ బాలలకు, యువతకు అండగా నిలబడటంఅన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్నదానాలు చేస్తూ అండగా ఉండటం సంతోషంగా ఉంది” అని పల్లా కిరణ్ పేర్కొన్నారు.

## స్వామినాథన్ సిపాసులను అమలు చేయాలి!!.

**సీపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**టి మీడియా, మే 15, ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు,నామమాత్రపు కంటి తుడుపు చర్యేనని సిపిఎం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. దీనివలన రైతులకు జరిగే ప్రయోజనం శూన్యం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి రైతాంగం పట్ల కనీసం సానుభూతి లేదని మరోసారి రుజువయిందని అన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు నమోదు చేస్తానని, పదేపదే చెప్పి, రైతులను నమ్మించి మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయిన, హామీని నిలబెట్టుకోలేదని, ఇంతకంటే నమ్మకద్రోహం మరొకటి లేదన్నారు.
రైతుల పెట్టుబడి గత ఏడాది కంటే వేలల్లో పెరిగితే,10 రూపాయలు, 75 రూపాయలు మొక్కజొన్న,వరికి పెంచటం అంటే రైతులను హేలన చేయటం అవమానించటమే అన్నారు.ఎంగిలి మెతుకులు విదిలిచినట్లుగాపెంచిన ధరలను డాక్టర్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేసినట్టుగా చెప్పుకోవటం అంటే,రైతాంగాన్ని మోసం చేయటమే అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలుయిస్తూ, రైతులను నిర్లక్ష్యం చేసే బిజెపికి రైతులు రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతా రన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫారసులు అమలు జరిగేవరకు రైతుల పక్షాన మేము పోరాడుతూనే ఉంటామన్నారు.



## భూసేకరణ అధికారి కి వినతిపత్రం

**టి మీడియా, మే 15, మధిర**

:జవహర్ ఎత్తిపోతల పథకం పరిధిలో భూ సేకరణకు సంబంధించిన సమస్యలనుజాయింట్కలెక్టర్రాజేశ్వరికువినతిపత్రంఅందజేసినకృష్ణాపురం ,వంగవీడు,నాగవరపాడుగ్రామాల రైతులు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... రైతులు అధైర్య పడవద్దని మీ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పలువు రైతులు మాట్లాడుతూ...అలాగే కొంతమంది రైతులకు ఇప్పటికీ పరిహారం అందకపోవడం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వేగవంతంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మరియు మధిర మండల రైతులు పాల్గొన్నారు.

